తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
1 జనవరి 2025
పేజీలు : 08
Follow :

## న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చర్యలు..
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సోమవారం ఒక ప్రకటనలో కోరారు. వేడుకలను నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు, పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలని, పోలీసు వారి సూచనలు పాటించాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు ముందస్తుగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్టమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని, అలాగే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మిగతా 2లో..

# న్యూ ఇయర్ 'జోష్'!

- 2024 కు బైబై.. 2025 కు వెల్ కమ్..
- ఊరూరా పార్టీలు, కేక్ కటింగ్ లు..
- వెల్లివిరిసిన శుభాకాంక్షల వెల్లువ..






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో న్యూ ఇయర్ జోష్ అంబరాన్నంటింది. ఎక్కడ చూసినా హంగామా అదిరిపోయింది. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2025 ను స్వాగతిస్తూ ప్రజలు సంబురాల్లో మునిగితేలారు. ముఖ్యంగా యువతీయువకులు కేరింతలు, నృత్యాలతో సందడి చేశారు. కేకులు కోసి, తినిపించుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సినిమా పాటలపై స్టెప్పులతో అదరగొట్టారు. కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు ముందుగానే అంతా సిద్ధమై, మరికొద్ది గంటల్లో న్యూఇయర్ వస్తుందని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నారు. రకరకాల ప్లాన్స్ వేసుకుని దానికనుగుణంగా పార్టీలు చేసుకున్నారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి ఎప్పుడు అవుతుందా? హ్యాపీ న్యూఇయర్ అని ఎప్పుడెప్పుడు చెప్పుకుంటామా? అని ఎదురుచూశారు. కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు అంతా సిద్ధమవుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలుచోట్ల కేకుల దుకాణాలు వెలిశాయి. వ్యాపారులు స్పెషల్ ఆఫర్లతో ఆకట్టుకున్నారు. కొనుగోలుదారులతో బేకరీలు, స్వీట్‌హౌస్‌లు కిట కిటలాడాయి. ఇటు స్కూళ్లు, కాలేజీల్లో నూతన సంవత్సర సంబరాలు చేసుకున్నారు. ప్రైవేటు విద్యా సంస్థల్లోనూ అదిరిపోయేలా వేడుకలు జరుపుకున్నారు. మరోవైపు బేకరీల్లో ప్రత్యేక ఆఫర్లు ప్రకటించగా, ప్రజలు ఎగబడి కేకులు కొన్నారు. పలు హోటళ్లు, బార్లలో నిర్వాహకులు చికెన్, మటన్, చికెన్ ధమ్ బిర్యానీ, వెజ్ బిర్యానీ, విజిటేబుల్ బిర్యానీని తక్కువ ధరలకు అందించారు. యువత ఆఫర్లను సద్వినియోగం చేసుకుని 12గంటల సమయంలో ముఖ్యకూడళ్ల వద్ద కేక్ లు కట్ న్యూ ఇయర్ కు వెల్ కమ్ చెప్పారు. ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని రోడ్ల వెంట రంగుల దుకాణాలు వెలువగా పోటీపడి కొనుగోలు చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం ఉదయం రంగులతో ముగ్గులు వేసేందుకు ప్రజలు ముందస్తుగా రంగులను కొనుగోలు చేశారు.

# ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

- పట్టుబడితే లారీకి లక్ష ,ట్రాక్టర్ కు 25 వేల జరిమానా
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి డిసెంబరు 31 (జనంసాక్షి) :** జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఇసుక డంప్ నుండి మాత్రమే ఇసుక తీయడం జరుగుతుందని, ఈ డంప్ సి.సి. కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని, చెకోపోస్టుల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం చింతపల్లి వేబ్రిడ్జ్ నుండి 328 ట్రిప్పులలో 1 వేయి 312 మెట్రిక్ టన్నుల ఇసుకను 47 వేల 468 రూపాయలకు విక్రయించడం జరిగిందని అన్నారు.కొల్లూర్ వద్ద ఉన్న 3 వేబ్రిడ్జ్ ల నుండి 78 ట్రిప్పులలో సుమారు 2 వేల 340 మెట్రిక్ టన్నుల ఇసుకను 8 లక్షల 77 వేల 500 రూపాయలకు విక్రయించడం జరిగిందని, ఒక ట్రిప్ దాదాపు 30 మెట్రిక్ టన్నుల ఇసుక ఉంటుందని, అంతకు మించి ఉన్నట్లయితే అన్ లోడింగ్ చేయడం జరుగుతుందని, ఒక కిలో ఇసుక కూడా నిబంధనలకు మించి లోడింగ్ చేయడం లేదని తెలిపారు. ఓవర్ లోడ్‌తో ఇసుక తరలిస్తున్న అంశంలో 2023 సంవత్సరంలో 32 కేసులు నమోదు చేసి 10 లక్షల 77 వేల 120 రూపాయలు, 2024 సంవత్సరంలో 4 కేసులు నమోదు చేసి 2 లక్షల 12 వేల 360 రూపాయలు జరిమానా రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఒక లారీ పట్టుబడినట్లయితే 1 లక్ష రూపాయలు, ట్రాక్టర్ అయితే 25 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. 2023 సంవత్సరంలో 139 ట్రిప్పులలో తరలిస్తున్న 556 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 16 వేల 680 రూపాయలు, 2024 సంవత్సరంలో 686 ట్రిప్పులలో తరలిస్తున్న 2 వేల 744 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి 74 వేల 88 రూపాయలు జరిమానా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఇసుక డంప్, తరలింపు, వివరాల నమోదు వంటి అన్ని అంశాలు పారదర్శకంగా జరుగుతున్నాయని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఇసుకను నిబంధనలకు లోబడి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణపై సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎక్కడైనా ఇసుక అక్రమంగా తరలించినట్లయితే తెలిస్తే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించవచ్చని, తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, చెన్నూర్ మండలంలోని అక్కెపల్లి, నెన్నెల మండలం ఖర్జి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ల ద్వారా జిల్లాలోని స్థానిక అవసరాలకు ఇసుకను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. వార్తాపత్రికలు, న్యూస్ ఛానళ్లలో ఇసుక అక్రమ రవాణాపై వివిధ కోణాలలో వార్తలు వస్తున్నాయని, ఒక్కసారి ప్రజలలోకి వెళ్ళిన వార్తను తిరిగి తీసుకోలేమని, పాత్రికేయులు బాధ్యతగా వ్యవహరించి ఈ అంశంపై నిజ నిర్ధారణ చేసుకొని, పూర్తి ఆధారాలతో వార్తలు ప్రచురించాలని , ప్రసారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బిసిలకు అత్యధిక శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

- కులగణన ఆధారంగా రానున్న స్థానిక ఎన్నికల్లో అవకాశమివ్వాలి
- మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్

**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 30(జనంసాక్షి) :** ములుగు జిల్లా కేంద్రంలో మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రోఫెషినల్స్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్ అధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెపా జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ విచ్చేసి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి లో ప్రకటించిన బిసి డిక్లరేషన్, మేనిఫెస్టో లో తెలిపిన ప్రకారం, అలాగే కులగణన ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి'లకు అత్యధికంగా రిజర్వేషన్లు కేటాయించాలని, బిసిల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ'తోనే సాధ్యం అనే విధంగా స్థానిక రిజర్వేషన్ల మిగతా 2లో..

# ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**పరకాల, డిసెంబర్ 31 (జనం సాక్షి):** పరకాల నియోజకవర్గంలో జనవరి 5వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేయాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ లోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దె సమీపంలో గల జి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో పరకాల నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ప్రోత్సాహంతోనే తాను పరకాలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ధైర్యం వస్తుందని తెలిపారు. జనవరి 5వ తేదీన మొగిలిచర్ల, గొర్రెకుంట, విశ్వనాథపురం లో సబ్ స్టేషన్ లకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. నాయకులు కార్యకర్తలు నాయకత్వాన్ని పెంచుకోవడానికి ప్రజల్లో విశ్వాసాన్ని నమ్మకాన్ని పెంచుకోవాలన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి తన జీవితాన్ని అంకితం చేశారని, నిబద్ధత నీతి నిజాయితీగల గొప్ప వ్యక్తి అని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి గ్రామాలలో పేదలను ఆర్థికంగా బలపడేలా చేశారన్నారు. సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత, తదితర పథకాలను అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బిసిలకు అత్యధిక శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

కేటాయింపు జరగాలని, కామారెడ్డి బిసి డిక్లరేషన్ కు కట్టుబడి ఉండాలని, "మేము ఎంతో మాకు అంత" అనేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గుర్తెరిగి అత్యధిక శాతం రిజర్వేషన్లు బిసిలకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది అని కిషన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు భూమ నరేష్ ముదిరాజ్, వెంకటాపుర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, కల్లెబోయిన కిరణ్ ముదిరాజ్, కుక్కల కౌశిక్ ముదిరాజ్, పండు ముదిరాజ్, రఘు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల మధ్య చిచ్చుపెట్టొద్దు

● బిఆర్ఎస్ మండల నాయకులు అమ్మ రాజేష్



**చెన్నారావుపేట, డిసెంబర్ 31 (జనం సాక్షి):** అమీనాబాద్, పత్తి నాయక్ తండా రెండు గ్రామాల మధ్య చిచ్చుపెట్టొద్దని బిఆర్ఎస్ మండల నాయకులు అమ్మ రాజేష్ అన్నారు. మంగళవారం అమీనాబాద్ గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో అప్పటి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలు దూర దృష్టితో ఆలోచించి తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారన్నారు. గిరిజనుల ఆత్మగౌరవంగా ఏర్పడిన తండాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రాజకీయ కుట్రతో పత్తి నాయక్ తండాను అమీనాబాద్ గ్రామంలో విలీనం చేయాలనుకునే ప్రతిపాదనలను పత్తి నాయక్ తండా ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. అభివృద్దే లక్ష్యంగా తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించిన గత ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చి అభివృద్ధి చేసిందన్నారు. రాజకీయ కుట్రతో వ్యక్తిగత స్వార్థం కోసం తండాలను విలీనం చేసే ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సొసైటీ ఛైర్మన్ మురహరి రవి, మాజీ ఎంపీటీసీ కదారి సునీత సాయిలు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ ముస్కు ఐలయ్య, మేడి రాజకుమార్, పల్లకొండ తిరుపతి, గుండెబోయిన రమేష్, ఎర్ర రాజిరెడ్డి, అన్న రమేష్, అమ్మ రవి, గోవింద్ సంపత్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురిజాల కాకతీయ ఆటో యూనియన్ అధ్యక్షులుగా డక్క సంపత్ ఏకగ్రీవంగా ఎన్నిక



**నర్సంపేట డిసెంబర్ 31 (జనం సాక్షి) :** నర్సంపేట మండలం గురిజాల గ్రామ కాకతీయ ఆటో యూనియన్ నూతన అధ్యక్షులుగా డక్క సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎలక్షన్ లో అధ్యక్షులుగా డక్క సంపత్, ఉపాధ్యక్షులుగా పంగ నారాయణను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డక్క సంపత్ మాట్లాడుతూ...ఎంతో నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు సంపత్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆటో యూనియన్ సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పాటు పడుతానని ఆయన అన్నారు.

## తిరుమల నాద స్వామి దేవస్థానంలో ఘనంగా ధనుర్మాస పూజలు



**స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 31 , ( జనం సాక్షి ) :** మండలకేంద్రంలోని శ్రీతిరుమలనాదస్వామి దేవస్థానం లో ధనుర్మాసం సందర్భంగా 16వ రోజు మంగళవారం రోజున గోదా దేవి అమ్మవారి పూజలు, ఉదయం ఏడు గంటలకు పాశురం, విన్నపం, తదితర పూజలు కల కోట రామానుజాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో మహిళా భక్తులు మంగళ హారతులతో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో యాదా శ్రీనివాస్, తెల్లాకుల రామకృష్ణ, కొలిపాక సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## బిర్యానీ సెంటర్ ప్రారంభం

పెద్దవంగర డిసెంబర్ 31( జనం సాక్షి )పెద్దవంగర మండల కేంద్రంలో వడ్డెకొత్తపల్లి రోడ్డుకు చిలుక రజిత-భిక్షపతి శ్రీ నాగలక్ష్మి స్వీట్స బేకరీ బిర్యాని సెంటర్ ప్రారంభించిన పెద్దవంగర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు. ఐలయ్య,ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల.రామచంద్రయ్య శర్మ, మండల పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీరాం సంజయ్, అనపురం.రవి,శ్రీనివాస్, నారాయణ,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలను

# ప్రశాంతంగా జరుపుకోవాలి

ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించి, అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని ఎస్పి కిరణ్ ఖరే హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి అని ఎస్పి కోరారు.

**పోలీసుల సూచనలు నిబంధనలు..**

– నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే చర్యలు.

– పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు.

– టపాసులు, డీజే లు నిషేధం.

– మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు.

– రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు.

– మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించవద్దు.

– ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు.

– ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు.

– న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

– మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.

– బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు.

– నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయిన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి.

– న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నందున, ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నబర్ లు ఇవ్వవద్దు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

**పెద్ద వంగర డిసెంబర్ 31( జనం సాక్షి) :** టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నారం క్రాస్ రోడ్ వద్ద అన్న ప్రసాద వితరణ, జడ్పిహెచ్ఎస్ వెల్లికట్ట పాఠశాల లో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేయడం జరిగింది మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ ఆధ్వర్యంలో వెల్లికట్ట జడ్పిహెచ్ఎస్ పాఠశాల లో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన లైన్స్ పూర్వ జిల్లా గవర్నర్ కుందూరు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అవసరార్థులకు, అన్నార్తులకు సేవ చేయడ0 అభినందనీయమని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ విద్యార్థులక టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం టీచర్స్ క్లబ్ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ అందజేస్తుందని, విద్యార్థులు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెలిదే



సురేష్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ఉత్తమ ఫలితాల సాధన కోసం విలువైన సలహాలు సూచనలు అందించి, విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీను బాబు టీచర్స్ క్లబ్ వారు మా పాఠశాలకి మెటీరియల్ అందించడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతల సురేష్, క్లబ్ ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, క్లబ్ పూర్వ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య, తోట రామయ్య, కాటం అనంతరెడ్డి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా పెరమడ్ల కుమారస్వామి



**భీమదేవరపల్లి డిసెంబర్ 31(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యక్రమం డిఅర్డీవో కార్యాలయంలో అదనపు అధికారులు మంగళవారం సమావేశమై గత కమిటీ వ్యక్తిగత కారణాల వలన రాజీనామా చేసినందున నూతన కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా భీమదేవరపల్లి మండలం ఏపీవో పెరమాడ్ల కుమారస్వామి, అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క కుమారస్వామి, ఉపాధ్యక్షులు అనిత, ప్రధాన కార్యదర్శి నర్రవుల రమేష్, కోశాధికారి సంపత్, సహాయ కార్యదర్శి కలకడ్ల విజయలక్ష్మి, ఈసీ మెంబర్స్ ఇందిరా, విజయ,లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి ఏపీవో కుమార్ స్వామి అధ్యక్షుడు గా ఆయన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుకూరి రాజు,వర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

# గతానికి వీడ్కోలు నూతనత్వానికి స్వాగతం

**నూగూర్ వెంకటాపురం డిసెంబర్ 31(జనంసాక్షి):**నూతన సంవత్సరంలోకి ప్రవేశించిన వారు తమ ఆశలు,ఆశయాలను, ఏమేరకు సాకారం చేసుకున్నారో గాని కాలమైతే తనకేమి సంబంధం లేకుండా అప్రతిహతంగా సాగిపోయింది. ఎందుకంటే అదే దాని కర్తవ్యం. ఎవరి కోసం ఆగదు. పరుగే దాని నైజం. నిరంతరం పరుగేడుతూనే ఉంటుంది. దాని వెనుక పరుగెత్త లేని వారు మరుగున పడి పోతారు. అనంతమైన ఈ కాల ప్రవాహాన్ని దైవం మనకోసం చేసింది. క్షణాలు, నిముషాలు, గంటలు, ఘడియలు అన్ని మనకోసం ఆగవు మనం కాలాన్ని మన సౌకర్యాలకోసం రకరకాలుగా విభజించు కున్నాం. ప్రకృతి పరంగా సూర్యుడు, చంద్రుడు,అమావాస్య, పౌర్ణమి, పగలు, రాత్రి,రోజు, వారం, నేల, సంవత్సరం, అనే విభజన ఉంది. ఈ ప్రకృతి నియమాన్ని మానవులు అనాదిగా ఆచరిస్తూ వస్తున్నారు. క్యాలెండర్లు,మారుతూ ఉంటాయి. కొత్త సంవత్సరాలు వస్తూ ఉంటాయి. వివిధ దేశాల్లో వివిధ మతాల్లో రకరకాలుగా ప్రాచుర్యం పొందాయి. మన దేశంలో ఉగాదితో ప్రారంభం అయినట్లు, ఇస్లాంలో మొహరం, నెలతో కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుంది. ఈ కాల ప్రవాహంలో సంవత్సరాలు మారడం అనేది పెద్ద విశేషమేమి కాదు. మార్పు చిన్న బిందువు లాంటిది. కాలం ఎంత వేగంగా గడిచి పోతుందో తెలుసు కోవాలంటే, గోడ మీద గడియారం సెక న్ల ముల్లుని గమనించగలరు. ఒక్క సెకన్ కాలం కూడా ఎంతో విలువైనది. నిజానికి ఒక్క సెకన్ కాలం వెలుగు లక్ష ఏనభై అరువేల మైల్ల దూరం ప్రయాణం చేస్తుంది. గడిచిన కాలాన్ని దగ్గర గా పరిశీలించడం ద్వారా మనం ఇక ముందు ఎం చేయాలో ఎం చేయకూడదో తెలుస్తుంది.ఆసక్తి కర అంశాలతో పాటు, మనపై ప్రభావం చూపిన అంశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలి.గతానికి వీడ్కోలు చెప్పి కొత్త సంవత్సరానికి స్వాగతం పలకి ఆనందబూతికి లోనవ్వడం సహజం.

# పసిపాపకు ట్రీట్‌మెంట్ లక్ష బిల్లు

◆ ఇంటికి వెళ్లిన 24 గంటల లోపు మృతి ◆ ఆస్పత్రి ముందు తల్లిదండ్రుల ఆందోళన

**మంచిర్యాల ప్రతినిధి, డిసెంబర్ 31 (జనంసాక్షి) :**మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తాలోని ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి జిల్లాలోని పాత బెల్లంపల్లికి చెందిన గందం చందు అతని భార్య గంగమ్మ కు పురిటినొప్పులు రావడంతో డెలివరీ కోసం స్వరూప రాణి ఆసుపత్రికి తీసుకొచ్చారు.ఐదు రోజుల క్రితం గంగమ్మకు డాక్టర్ స్వరూప రాణి నార్మల్ డెలివరీ చేసింది. గంగమ్మకు పాప జన్మించింది. పాపకు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతోందని డాక్టర్ స్వరూప రాణి అవని చిల్డ్రన్స్ హస్పటల్ డాక్టర్ ను పిలిపించి తల్లిదండ్రులకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండానే ట్రీట్‌మెంట్ ఇప్పించిందని పేర్కొన్నారు . పాపకు ఐదు రోజుల పాటు చికిత్స చేసి సుమారు లక్ష రూపాయల వరకు బిల్లులు వేసి, పాప బాగానే ఉందని చెప్పి ఇంటికి పంపిం చారని తల్లిదండ్రులు తెలిపారు.ఇంటికి పంపిన 24 గంటలు గడవక ముందే పాప మృతిచెందిందని పాప తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.



ఆసుపత్రికి వచ్చి పాప మృతి చెందిందని డాక్టర్‌తో సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. డాక్టర్ నిర్లక్ష్యం మూలంగానే పాప మృతి చెందిందని ఆరోపించారు. డాక్టర్లు సిబ్బంది మాత్రం సరైన ట్రీట్మెంట్ చేశామని చెప్పుకొచ్చారు. పాప ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఇంటికి పంపించమని డాక్టర్లు తెలిపారు. నిర్లక్ష్యంగా వైద్యం చేసి పాప మృతికి మీరే కారణం అని తల్లిదండ్రులు బంధువులు ఆరోపించారు.డాక్టర్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని పాప తల్లిదండ్రులు కోరారు.

# ఆహా ఏమి రుచి తినరా మైమరిచి





**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 31 (జనంసాక్షి) :**కమ్మని రుచికరమైన ఆహార పదార్థాలు కొలువుదీరి ఉన్నాయి. ఎప్పుడెప్పుడు తిందామా అనే ఆరాటం కలిగించాయి. పిల్లలు చేసిన వంటలు భలే భలే అని అనక తప్పదు.. వారిని అభినందించక తప్పదు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఎస్ఆర్ఆర్‌తోట కరీమాబాద్ ప్రాంతము నందు గల కివి పబ్లిక్ స్కూల్ నందు అందరిని ఆహ్లాద పరిచేలా ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు తమ ఇంటి వద్ద తయారు చేసినటువంటి వివిధ వంటకాలను తీసుకువచ్చి వాటిని ప్రదర్శించి క్రయవిక్రయాలు కూడా చేయడం జరిగింది కార్యక్రమంలో ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి మాట్లాడుతూ చిన్ననాటి నుండే పిల్లలలో సృజనాత్మకత పెంపొందే విధంగా చదువుతోపాటు వివిధ అంశాలలో కూడా పిల్లలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈ యొక్క ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగిందని విద్యార్థిని విద్యార్థులు తమ తోటి వారితో ఎలా మెలగాలి వారు తమకు సంబంధించినటువంటి వ్యాపారాన్ని ఎలా చేయాలి,తమలోపల ఆత్మవిశ్వాసాన్ని ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్స్ పెంపొందిస్తాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసి రజని మరియు అధ్యాపక బృందం రవితేజ, రంజిత ఇతరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు స్థానికులు మరియు పేరెంట్ స్ పెద్ద ఎత్తున తరలిరావడం జరిగింది, విద్యార్థులు తయారు చేసినటువంటి 203 వంటకాలను అందరూ రుచిచేసి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# మరిపెడలో సాంఘిక శాస్త్ర మండల స్థాయి ప్రతిభ పోటీలు

**మరిపెడ, డిసెంబర్ 31 (జనంసాక్షి) :** సాంఘిక శాస్త్ర ఫోరమ్ మరిపెడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష మరిపెడ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా దోమకొండ శ్రీశైలం, ముఖ్య అతిథిగా గౌరవ మండల విద్యాధికారి గాదె అనితా దేవి మరియు మండలంలోని వివిధ పాఠశాలల నుండి సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొనడం జిరిగింది. ఈ పోటీ పరీక్షలో ప్రథమ స్థానం, జి. సాయి, మోడల్ స్కూల్ మరిపెడకు, ద్వితీయ స్థానం ఎస్. దామోదర్ జి. ప. సె. పా. మరిపెడ కు ఇంగ్లీష్ మడియంలో, తెలుగు మీడియంలో మొదటి స్థానం జి. ప. సె. పా. వీరారం, జి. శ్రీకాంత్ , ద్వితీయ స్థానం జి. రిషిత కె. జి. బి. వి. మరిపెడ కు వచ్చాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ



అధికారి మాట్లాడుతూ విద్యార్థుల మధ్య పోటీ సర్వ సాదారణం అని, ఎవ్వరు కుడా నిరుత్సాహప డరాదని అన్నారు.

# ఎస్పీకి అడవుల జిల్లా ఫోటో బహూకరణ

**ఆదిలాబాద్ జిల్లాప్రతినిధి,(జనంసాక్షి):** అడవుల జిల్లా అయిన అదిలాబాద్ జిల్లా ప్రకృతి అందాలు మాటల్లో వర్ణింప లేనివి. ఆ అందాలను చూడాలంటే రెండు కళ్లు చాలవు. ఆ ప్రకృతి రమణీయత అందాలను జనం సాక్షి పత్రిక అదిలాబాద్ జిల్లా ప్రతినిధి లింగంపల్లి కృష్ణ కొండ కోనలు దట్టమైన అడవి





మధ్యలో దాగి ఉన్న కోసాయి ఆదివాసీ గూడెం చిత్రం ఫోటోను తీసి జిల్లా ఎస్పీ గౌస్ ఆలం గారికి ప్రత్యేకంగా మంగళవారం బహూకరించడం జరిగింది. ఫోటోను చూసిన ఎస్పీ లింగంపల్లి కృష్ణను అభినందించారు.

## విజయ హై స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

◆ అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి



**నిర్మల్ బ్యూరో, డిసెంబర్31,(జనంసాక్షి) :** స్థానిక విజయహై స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పి ఉపేంద్ర రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్‌ను తప్పకుండా పాటించాలని, హెల్మెట్ ధరించాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా డ్రైవింగ్ చేసేవారు ప్రమాదాలకు ఎలా గురి అవుతున్నారో వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ అయ్యన్న గారి భూమయ్య మాట్లాడుతూ ఏఎస్పీ చెప్పినటువంటి ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలని, పాటించకుండా ఉండడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం , ట్రెజరర్ ఆడెపు సుధాకర్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సామ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమకొండ బస్టాండ్‌లో తనిఖీలు చేపట్టిన యాంటీ డ్రగ్స్ టీం

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 31(జనంసాక్షి):** నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ కమిషనరేట్ పోలీసులు మరింత అప్రమత్తమైనారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్ టీం పోలీసులు, డాగ్ స్క్వాడ్,స్థానిక పోలీస్ అధికారుల కల్సి హనుమకొండ బస్టాండ్‌తో పాటు, కాజీపేట



రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో పోలీసులు అనుమానిత ప్రయాణికుల బ్యాగులను పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఆర్. ఐ శివకేశవులు,కాజీపేట, హనుమకొండ ఇన్స్ స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, సతీష్‌తో పాటు యాంటీ డ్రగ్స్ బృందం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 31 , (జనంసాక్షి) :**చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానములో మంగళ వారం పురస్కరించుకొని శ్రీస్వామి వారికి అష్టదళ పాద పద్మారాధన పూజ,బంగారు పద్మాలతో అర్చకులు ఘనంగా నిర్వహించారు. దేవాలయ చైర్మన్, శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్ రావు –కిరణ్మయి దంపతులు 516 రూపాయలు చెల్లించి ప్రత్యేకపూజలు జరిపించు కున్నారు. ఈ అష్టదళ పాద పద్మారాధన పూజ కార్యక్ర మానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్య లో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదము లు స్వీకరించినారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ ధర్మకర్తలు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి, లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసి స్టెంట్ కే మోహన్, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యు లు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, గాదె రాజశేఖర్, కృష్ణ, మహేష్, వివిధ గ్రామాల నుండి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన సిపి



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 31 (జనంసాక్షి) :వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించిన నేడు పదవీవి రమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులు ఎస్.ఐలు ఉమాకాంత్, ఐలయ్య , ఏ.ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్,పద్మారావు కానిస్టేబుల్ లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లా డుతూ తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కొసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం పదవీవి రమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్పూర్తిదాయకంగా నిలుస్తా రని. పదవీవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిష నర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి, సురే ష్‌కుమార్, ఏసిపి అనంతయ్య ఆర్.ఐలు సతీష్, స్పర్జన్‌రాజ్, శ్రీనివాస్, శ్రీధర్ ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్యానం మండప గద్దె నిర్మాణం పనులను ప్రారంభం



భీమదేవరపల్లి, డిసెంబర్ 31(జనంసాక్షి) :మండలంలోని కొత్తకొండ ప్రసిద్ది గాంచిన క్షేత్రం వీరభద్రస్వామి జాతరకు ఏర్పాట్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు,కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానం ప్రాంగణంలో ధ్యానం మండప నిర్మాణం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.మంత్రి పొన్నం తండ్రి కీర్తిశేషులు పొన్నం సత్యం జ్ఞాపకార్థం రూ.35 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరిగింది. జనవరి10న స్వామివారి కళ్యాణోత్సవ నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నారు.మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ ఇంజనీరింగ్ విభాగం నుంచి డిఈ,ఏఈ,ప్లాన్ ప్రకారం గద్దె నిర్మాణం కోసం పనులను ప్రారంభించారు. డిఈ, ఏఈ,లతో కొత్తకొండ దేవస్థానం ఈవో పి.కిషన్ రావు,పనులను పరిశీలించి. తొందరగా పనులను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిడిశెట్టి కనకయ్య,చింత రాజు, దేవాలయ అర్చకులు సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాలి

◆ ఉరి వేసుకుని నిరసన ◆ 22వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె



భూపాలపల్లి, డిసెంబర్ 31 (జనంసాక్షి):గత 18 ఏళ్లుగా తెలంగాణ సమగ్ర శిక్షలో వెట్టి చాకిరి చేస్తూ జీవనం సాగిస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కంకల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు డిమాండ్ చేశారు. ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం 22 రోజులకు చేరింది. ముకుమ్మడిగా ఉరేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత ఏడాది సెప్టెంబర్ 13న టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలో ఏక శిల పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించా రని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వందరోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమ లు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని, ఉద్యోగులకు 10 లక్షల హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనం తో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మ హిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవిత లలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారిని రెగ్యులర్ చే యాలని, లేనిపక్షంలో పే స్కేల్ ప్రకటిస్తే ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వా నికి, ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్య నిర్వహణలో అంకితభావంతో పాల్గొంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చాంద్ పాషా, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత, మహేందర్ రెడ్డి, చంద్రకళ, నరేష్, రాజు, తిరుపతి, సుదర్శన్, సతీష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్



జైనథ్ డిసెంబర్ 28, (జనంసాక్షి) :జైనథ్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జిల్లా కలెక్టర్ గారికి వివరించడం జరిగింది సర్వేలో పాల్గొన్నవారు జిల్లా కలెక్టర్ రాజర్ష జైనథ్ మండల ఎం పి ఓ వెంకటరాజు ఎమ్మార్వో శ్యాంసుందర్ సర్వే సూపర్వైజర్ రాజేశ్వరి లక్ష్మీపూర్ స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ మాజీ ఉపసర్పంచ్ గాజంగుల స్వామి మాజీ ఎంపీటీసీ కాప్రే జయమాల మనోజ్ గ్రామ కార్యదర్శి బి రవీందర్ గ్రామ కరోబార్ మడావి గ్రామ పెద్దలు మహిపాల్ రెడ్డి సామ లింగన్న సూరం సురేష్ కాప్రే భీమ్రావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఐపీఎస్



భూపాలపల్లి, డిసెంబర్ 31 (జనంసాక్షి): ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని జయశంకర్ భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే ఐపీఎస్‌అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీవిరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ యాటకాల సుధాకర్‌ను ఎస్పి సన్మానించారు. గత 41 ఏళ్లుగా పోలీస్ శాఖలో పనిచేసి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. పదవి విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని ఎస్పి కిరణ్ ఖరే సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పి వేముల శ్రీనివాస్, రిజర్వు ఇన్స్పెక్టర్ నగేష్, జిల్లా పోలీస్ అధికార సంఘం నేత యాదిరెడ్డి, పదవి విరమణ పొందిన సుధాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాయిజమ్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



బెల్లంపల్లి, డిసెంబర్ 31, (జనంసాక్షి) :బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక ట్రస్ట్ ఆధ్వర్యంలో పోతరాజుల తిరుపతి -దివ్యభారతి దంపతులకు పుత్రుడు జన్మించిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు తిరుపతి కుటుంబీకుల ఆర్థిక సహకారంతో గర్భిణీలకు, బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు. ఆసుపత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులకు, ఆసుపత్రి సిబ్బంది సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్‌కు, దాతలకు కృతజ్ఞ తలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిధి సత్కారంతో ఆదరిద్దాం - అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకుడు కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ, సేవకులు ఇగురపు భాస్కర్, కడపాక మహేందర్, ఎస్కె షాహిన్, ఎస్కే పర్వీన్, ఆరుట్ల మౌనిక, దాతలు తిరుపతి, దివ్యభారతి తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునే వారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

## గంగారం గ్రామంలో గ్రామసభ



బెల్లంపల్లి, డిసెంబర్ 31, (జనంసాక్షి) :బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మం డలం గంగారం గ్రామంలో మంగళ వారం గ్రామ సభ నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ చందన, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, గ్రామ కాంగ్రెస్ అధ్య క్షుడు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈజీఎస్ ద్వారా నిర్మించబడే పశువుల పాక నిర్మాణం, గ్రామంలో నెలకొన్న సమస్యలు, బోర్ వెల్స్, సైడ్‌వాల్స్, కల్వర్టుల నిర్మాణం కోసం తీర్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ దేవేందర్, ఎంపీఓ శ్రీనివాస్, ఎపిఓ నరేష్, కాంగ్రెస్ నాయకులు శ్రీరాముల దేవేందర్, సంకే అశోక్, మానుగు ప్రశాంత్, అంకన్న,రాజేష్, రాజేందర్, కారోబార్ నీలం కుమారస్వామి, ఫీల్డ్‌ఫీసర్ అంకయ్య, టెక్నాకల్ అసిస్టెంట్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొన్న చైర్ పర్సన్



బెల్లంపల్లి, డిసెంబర్ 31, (జనంసాక్షి) :బెల్లంపల్లి పట్టణంలోని 13వ వార్డులో మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు హామీల అమలులో భాగంగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు అందించాలనే ఉద్దేశంతో సర్వేలో పాల్గొన్నట్లు వారు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పక్షపాతి అని, పేదల అభివృద్ధికై ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని, మరెన్నో పథకాలను ప్రవేశ పెట్టనున్నదని అన్నారు. అధికారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ప్రజలు సహకరించి వివరాలు అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆసం అఖిల్, వెంకన్న, నగేష్, కృష్ణ, సందీప్, మహేష్, ప్రణవ్, సంపత్, తిరుపతి, వెంకటేష్, నరేష్ పాల్గొన్నారు.

# జాతీయ మహాసభ కోసం విరాళాల సేకరణ




**బెల్లంపల్లి, డిసెంబర్ 31, (జనంసాక్షి):**దళిత హక్కుల పోరాట సమితి జాతీయ మహాసభ విజయవంతం కోసం మంగళవారం బెల్లంపల్లి పట్టణంలో విరాళాలు సేకరించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మిట్టపల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో విరాళాల సేకరణ ప్రారంభించారు. ఈసందర్భంగా మిట్టపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులకు ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ కోసం, సామాజిక న్యాయం కోసం, కుల వివక్షత కుల నిర్మూలన కోసం, భూమిలేని దళితులందరికీ భూమి కేటాయించాలని, ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని, దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధులను దారి మళ్లించకుండా స్వయం ఉపా ధి పథకాలు అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు నిర్వహించుటకు, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకొని, దేశవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంపొందించుకోవడానికి ఈనెల 5,6,7 తేదీలలో హైదరాబాదులో జరుగు జాతీయ రెండవ మహాసభలకు దేశవ్యాప్తంగా 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. ఈ మహాసభల విజయవంతం కోసం ఆర్థిక సహాయ, సహకారాలు అందించగలరని విజ్ఞప్తి చేశారు. అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం హైదరాబాదులో జనవరి 5,6, 7 తేదీలలో జరుగు జాతీయ 2వ మహాసభల విజయవంతం కొరకు విరాళాలు సేకరిస్తున్న నాయకులకు వ్యాపార వర్గాలు, కార్మికులు, ప్రజలందరూ సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నిర్మాణ బాధ్యులు దాగం మల్లేష్, జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రత్నం ఐలయ్య, మామిడి గోపి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితిసభ్యులు మొగిలి లక్ష్మణ్, గోమాస మల్లేష్ పాల్గొన్నారు.

# ఏసిపి కార్యాలయంను తనిఖీ చేసిన సిపి



**బెల్లంపల్లి, డిసెంబర్ 31, (జనంసాక్షి) :**వార్షిక తనీఖీల్లో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి ఏసిపి కార్యాలయంను మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ తనీఖీ చేశారు. తనీఖీలో భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ఏసీపీ రవికుమార్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసులు చేసిన గౌరవ వందనం స్వీకరించి అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయంకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును సీపీ ఏసీపీ రవి కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో వున్న ఎస్సీ ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్బంగా బెల్లంపల్లి సబ్ డివిజినల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నేరాల కట్టడి కొసం అధికారులు సమిష్టిగా, సమన్వయముతో మరింత శ్రమించడంతో పాటు, ప్రోయాక్టీవ్ పోలీసింగ్ ఉండాలన్నారు. నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తూ సమాచార సేకరణ అవరమని నూతన సంవత్సరంలో నేరాల నియంత్రణ, కట్టడికి ముందస్తు ప్రణాళిక తో ఉండాలని అన్నారు. క్రైమ్ రేట్ ఇంకా తగ్గించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్‌తో పాటు, ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించాలని, ముందస్తు నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు. ఈకార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, బెల్లంపల్లి రూరల్ సీఐ ఆఫజాలోద్దీన్, తాండూర్ సీఐ కుమారస్వామి, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, పాల్గోన్నారు.

# చర్లపల్లి పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే రేవూరి



**నడికూడ, డిసెంబర్ 31 (జనంసాక్షి):**పరకాల నియోజకవర్గం నడికూడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను మంగళ వారం రోజున పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, తరగతి గదులు, వంట రూములను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి రాగి జావా తాగారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో 2025 సంవత్సరం పిల్లల ఫోటోతో కూడిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా చర్లపల్లి పాఠశాల ఉందని, ఇక్కడి పరిసరాలు, వసతులు,చాలా బాగున్నాయని విద్యార్థులు చాలా చక్కగా ఉన్నారని, విద్యార్థుల ఫోటోతో కూడిన క్యాలెండర్ బాగుందని అభినందించారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడిన గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ లను ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకుని 80 మంది విద్యార్థులకు గాను ఈరోజు హాజరైన విద్యార్థులు సంఖ్య 77 అని తెలుసుకుని విద్యార్థుల హాజరు పట్ల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తీసుకుంటున్న చర్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**భీమదేవరపల్లి, డిసెంబర్ 31(జనంసాక్షి) :** రోడ్డు ప్రమాదంలో వాహనం ఢీకొని వ్యక్తి మృతి ఈ ఘంటన భీమదేవరపల్లి మండలం ముత్తారం శివారులో హవల్దార్ పల్లి లో సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని వంగర గ్రామానికి చెందిన.మామిడాల శ్రావణ్ (45)మృతి చెందాడు.శ్రావణ్ మతి స్థిమితం సరిగా లేకపోవడంతో ములకనూరు బస్టాండ్ పరిసరాలలో  తిరిగేవారు.సోమవారం రాత్రి 10 గంటలకు హవల్దార్ పల్లె నుంచి ములకనూరు వైపు వస్తుండగా ప్రమాదానికి గురయ్యాడు.రోడ్డుపై వెళ్తున్న వారు చూసి 108 పోన్ చేసి చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ 1:45 గంటలకు మృతి చెందినట్లు డ్యూటీ డాక్టర్ తెలిపారు.మృతుని భార్య మామిడాల రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు,ములకనూరు ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

# ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే



**బెల్లంపల్లి, డిసెంబర్ 31, (జనంసాక్షి) :**బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం జన్కపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ముసిపట్ల సత్తయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ అయిదు లక్షల ఎల్వోసీని ఆయన కుమారుడు జనార్ధన్‌కు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సత్తయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలియడంతో వెంటనే ఎల్వోసీ మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు గాని, కార్యకర్తలకు గాని ఎలాంటి ఏఆపద వచ్చినా అండగా ఉంటానని అన్నారు.

# పార్టీ శ్రేణులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**నూగూర్‌వెంకటాపురం,(జనంసాక్షి):** భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావ్  కాంగ్రెస్ పార్టీ నేత్రుత్వంలోనాయకులకు,కార్యకర్తలకు మండలంలో ఉన్న ప్రతి గ్రామప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.మండల పార్టీ ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి సైనికులవలె  పార్టీని గెలిపించే విదంగా పని చేయాలనీ భద్రాచలం శాసన సభ్యులు తెలిపారు. పార్టీ పేరు చెప్పి గ్రామాలలో కొంతమంది వ్యక్తులను పార్టీ నుండి సస్పెండ్ చేశామని అన్నారు.మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మరణం పట్ల మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, మహిళామణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి డిసెంబర్ 31(జనంసాక్షి) :**భీమదేవరపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెప్యాల ప్రకాష్( 2025) నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.కొత్త ఆశలు, ఆకాంక్షలతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.కొత్త నిర్ణయాలు,కొత్త లక్ష్యాలు,కొత్త వేడుకలు కొత్త ఉత్సాహంతో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు.2025 సంవత్సరంలో ఇంటింటా ఆనందాలు,ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలు,ఆరోగ్యం, అష్టైశ్వర్యాలతో,వెలుగొందాలని రాష్ట్ర ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాంనగర్ ఓడ బలిజ సేవా సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**ఏటూరునాగారం, డిసెంబర్ 31(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తోట ప్రశాంత్ ఆధ్వర్యంలో “ఓడ బలిజ సేవా సంఘం” రాంనగర్ గ్రామ కమిటీ  పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షులు గారా శ్రీను, ఉపాధ్యక్షులు బద్ది రామారావు, గౌరవ అధ్యక్షులు గగ్గూరి మొలిస్, కార్యదర్శి గారపు రాంబాబు, కోశాధికారి గార శశి కుమార్, ముఖ్య సలహాదారి బొల్లె పెద్దన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్ది మహేందర్, గౌరవ ప్రధాన ముఖ్య సలహాదారి బొల్లె గాలిబు, కార్యవర్గ సభ్యులు తోట మల్లయ్య, గార లచ్చన్న, గగ్గూరి నరసింహారావు, అల్లి స్వామి, గార కృష్ణ, గార చిట్టిబాబులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గార శ్రీను మాట్లాడుతూ, సంఘ నాయకులు సభ్యులు నా మీద నమ్మకంతో అధ్యక్షునిగా  ఎన్నుకోవడం పట్ల సంఘ అభివృధికి సాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమై పనిచేస్తే పది కాలాలు గుర్తుండిపోతాం

- పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలి
- పంచాయతీ కార్యదర్శి హరిశ్చంద్రా రెడ్డిసేవలు మరువలేనివి
- అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి
- ఘనంగా పంచాయతీ కార్యదర్శి హరిశ్చంద్రా రెడ్డి కి వీడ్కోలు

**గణపురం , డిసెంబర్ 31 (జనంసాక్షి):** ఉద్యోగ రీత్యా ప్రజలతో మమేకమై పనిచేస్తే పది కాలాలు వారికి గుర్తుండిపోతామని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి డిపిఓలు అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన చింతలపూడి హరిశ్చంద్రా రెడ్డి, పద్మా దంపతులకు చెల్పూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా హరిశ్చంద్రా రెడ్డి, గణపురం మండలంలో సుమారు 22 సంవత్సరాల పాటు సేవలు అందించడం గొప్ప విషయం అన్నారు. పనిచేసిన ప్రతిచోట వివాదరహితుడిగా ప్రజల మన్ననలు పొందారని అన్నారు. పాలకవర్గంలో ఎవరున్నా వివాద రహితుడిగా తన విధులు నిర్వహించడం వల్లే ఈరోజు ఆయన పదవీ విరమణ వీడ్కోలు సమావేశానికి పెద్ద సంఖ్యలో మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు సహచర ఉద్యోగులు ప్రజలు తరలివచ్చారని వారు ఈ సందర్భంగా అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయన తమ కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవనం గడపాలని వారు ఆకాంక్షించారు. అనంతరం తాజా మాజీ ప్రజాప్రతినిధులు మండల పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది



చెల్పూర్ గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో హరిశ్చంద్రా రెడ్డి, పద్మ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఉమ్మల్ల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కులలో పునరుద్ధరణ పనులు చేపట్టండి

- హార్టికల్చర్ అధికారులతో సమావేశమైన బల్దియా కమిషనర్: డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ ఎంజీఎం, డిసెంబర్ 31 (జనంసాక్షి):** పార్కులలో పునరుద్ధరణ పనులు చేపట్టాలని బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఉద్యానవన అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో హార్టికల్చర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా 27 పార్కు లలో దెబ్బతిన్న వివిధ అభివృద్ధి పనులను చేపట్టాల్సిన అవసరం ఉందని ఇందుకోసం ఉద్యానవన, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సిబ్బంది సమన్వయంతో వేగవంతం గా పనులు పూర్తయ్యేలా చూడాలని పార్కులలో దెబ్బతిన్న ఓపెన్ జిమ్ పరికరాలు, పిల్లలు ఆడుకునే ఆట పరికరాలు గుర్తించి వాటికి వెంటనే మరమత్తులు చేయాలని, దెబ్బతిన్న లైటింగ్‌ను తిరిగి ఏర్పాటు చేయాలని ఇందుకోసం అంచనాలు తయారు చేయాలని, పార్కుల్లో నీటి సరఫరా సమస్యలు ఉంటే ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని, పార్క్ లలో గ్యాప్ ప్లాంటేషన్ చేపట్టాలని కొత్తగా నిర్మించిన పార్కుల్లో ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేసేలా చూస్తూ వాకర్స్ అసోసియేషన్స్ వారి సహకారం తో పార్కులు సమర్థవంతంగా నిర్వహించేలా చూడాలని, వివిధ రకాల కారణాలతో పార్క్ లలో పడిపోయిన, దెబ్బతిన్న గోడలు తదితర సివిల్ పనులను గుర్తించి వాటి పునరుద్దరణకు అంచనాలు సిద్ధం చేయాలని అన్నారు. సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ )కింద షాపింగ్ మాల్స్ ఇండస్ట్రీస్ వారి ఆర్థిక సహకారంతో పనులు పనులు పూర్తి చేసేలా చూడా



లని, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జీటి) వారి ఆదేశం మేరకు కోట చెరువు ప్రాంతంలో గ్రీనరీ ఏర్పాటు చేయడానికి రెండు వరుసల్లో మొక్కలను నాటేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డితో పాటు ఈ ఈ మహేందర్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సి, అశ్విని, అనూహ, ప్రియాంక పాల్గొన్నారు.

# నూతన రెడ్డి క్యాలెండర్ ఆవిష్కరణ

**నర్సంపేట డిసెంబర్ 31. (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని నూతన క్యాలెండర్ మంగళవారం ఆవిష్కరించారు.రెడ్డి పరపతి మరియు సంక్షేమ సంఘం కార్యాలయం నందు అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి ఎర్ర యాకూబ్ రెడ్డి క్యాలెండర్ ఆవిష్కరణ ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా డాక్టర్ అంద్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డిలు పాల్గొనగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ రెడ్డి కుల బాంధవులను పాల్గొనాలని రైతు మల్లాడి రవీందర్ రెడ్డికి డిసెంబర్ 22 తారీకు యాదగిరిగుట్ట దేవస్థానం రెడ్డి ఫంక్షన్ హాల్ యందు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ వారు గాంధీగ్యాన్ ప్రతిష్టపన జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు ఏర్పాటులో మన రెడ్డి కులబిడ్డ రైతుకు 2024 25 కు గాను రావడం సంతోషంగా భావిస్తూ రెడ్డి రైతులను ప్రోత్సహించారు అంతరించిపోతున్న కాలుష్యాన్ని పశుపోషణ భూమిని కాపాడుకొనుటకు పుడమిపుత్ర అవార్డు పొందినందుకు ఘనంగా సన్మానించడం జరిగింది ఇట్టి రెడ్డి రైతులను అభినందిస్తూ పేద విద్యార్థుల సంక్షేమం కొరకు సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు కంది గోపాల్ రెడ్డి ఎర్ర యాకోబు రెడ్డి నల్ల మనోహర్ రెడ్డి బొమ్మనపల్లి కేశవరెడ్డి, పల్లపు



శ్రీనివాస్ రెడ్డి ముట్ల లావణ్య జోగి రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి చాల్ల నరసింహారెడ్డి. జైపాల్ రెడ్డి .మరియు ఇతర మండలాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు రైతులు రెడ్డి మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీతో వృధాగా రోడ్లపై ప్రవహిస్తున్న నీరు

- వృధాగా పోతున్న నీటిని చూపెడుతున్న ఎం సిపిఐ(యు) నాయకులు

**నర్సంపేట. డిసెంబర్ 31 .(జనంసాక్షి) :** కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజలకు నీటి పంపిణీ కోసం వేసిన మిషన్ భగీరథ పైప్ లైన్లు పగిలిపోవడంతో, నర్సంపేట మండలం ,మాదన్నపేట గ్రామంలో రోడ్లపై నీరు వృధాగా ప్రవహిస్తూ ఉండడంతో ప్రజలకు అసౌకర్యంగా మారిందని, ఎం సిపిఐ (యు) జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి మంగళవారం ఆరోపించారు. గ్రామంలో లీకేజీ వల్ల వృధాగా పోతున్న నీటిని నాయకులతో కలిసి పరిశీలించారు .ఈ పైప్ లైన్లు లీకేజ్ అయిన కూడా అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని, నీరు వృధాగా పోతున్న కూడా పట్టించుకోవడం లేదన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని, ఆ భారం నేడు ప్రజలపై పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నీటి వనరులు తగ్గుతున్న క్రమంలో, ఉన్న నీటిని కాపాడే ప్రయత్నం అధికారులు చేయకపోవడం శోచనీయమన్నారు. పైప్ లైన్లో లీకేజీని అరికట్టి



ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన కోరారు. మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య, కేశెట్టి సూరయ్య పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా గొప్ప సమ్మరావు

**మంగపేట, డిసెంబర్ 31(జనంసాక్షి):**



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండలో జిల్లాలో మూడు రోజుల పాటు రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహా సభలు నిర్వహించగా అట్టి కార్యక్రమంలో తనను యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు గొప్ప సమ్మారావు తెలిపారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కమిటీ అధ్యక్షులు పొడెం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి, జిల్లా కార్యదర్శులు జి.వెంకటస్వామి, కొండ చెంచయ్య, ఏం.వెంకటస్వామిలతో పాటు వివిధ సంఘాల మండల నాయకులు గొప్ప సమ్మరావుకు అభినందనలు తెలిపారు.

# సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం



**ఖానాపూర్, డిసెంబర్ 31 (జనంసాక్షి):** సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం అన్నారు. మంగళవారం పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన బెజ్జంకి పద్మలత పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్నారి విద్యార్థులను ఉత్తమ మార్గంలో నడిపించే విధంగా విద్యాబోధన చేసి సమాజాభివృద్ధికి ప్రత్యక్షంగా ఉపాధ్యాయులు దోహద పడతారని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగికి ఉద్యోగంలో చేరిన రోజే విరమణ తేదీ ఖరారు అవుతుందని అన్నారు. ఉపాధ్యాయులు ఉత్తమ సేవలందించి పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో వెలగాలని ఆయన ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన బెజ్జంకి పద్మ లతను మునిసిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్‌తో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్ల పై కౌన్సిలర్ ఫిర్యాదు



**ఖానాపూర్ డిసెంబర్ 31 (జనంసాక్షి):** పట్టణంలోని ఐదవ వార్డులో అక్రమంగా వేస్తున్న వెంచర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని ఆ వార్డ్ కౌన్సిలర్ పరిమిలత సురేష్ కమిషనర్ మనోహర్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, అనుమతులు లేకుండా ప్రజలను మోస పోయే విధంగా వేస్తున్న వెంచర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్ ల సమక్షంలో కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇదివరకే పలుమార్లు దరఖాస్తు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వ కాలువ కట్టను కబ్జా చేశారని ఆమె ఆరోపించారు. ఈ విషయమై ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె వివరించారు.

# మాతృత్వం గొప్ప వరం అందుకు దత్తత ఓ మార్గం

◆ **జిల్లా సంక్షేమాధికారిణి కూచన శిరీష**

**ములుగు ప్రతినిధి,డిసెంబర్ 31(జనంసాక్షి):** మంగళవారం జిల్లా కేంద్రంలోని బాల రక్షా భావనలో దత్తత పై దత్తత కొరకు దరఖస్తు చేసుకున్న తల్లితండ్రులకు అవగాన మరియు సాంకేతిక సహకార కార్యక్రమం జరిగినది. పరిరక్షణ అధికారి ఎన్ హరికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమాధికారిణి కూచన శిరీష ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృత్వం గొప్ప వరం అని అందుకు దత్తత ఓ మార్గం అన్నారు. తల్లితండులు పోషించలేక లేదా కొన్ని భాధాకంమైన సందర్భాలలో పసి పిల్లలను విడిచి పెట్టి వెళుతుంటారని, అలాంటి చిన్నారులను చేరదీసి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ ఆధ్వర్యంలో సంంక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ చిన్నారులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వానికి పెద్ద భారం కాదాని, కానీ తల్లి ప్రేమను, తండ్రి ఆప్యాయతలను ఆ పిల్లల హక్కు కాబట్టి వారికి అవి చూడడం కొరకు ప్రభుత్వం పారదర్శకమైన పద్దతిలో ఆన్ లైన్ విధానం లో దత్తత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, తద్వారా ఎలాంటి అపోహాలకు తావులేకుండా చట్టబద్ధమైన విధానంలో పిల్లలు ప్రభుత్వం నుండి దత్తతకు ఇవ్వబడుతారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా చట్టబద్ధమైన దత్తతను చేసుకోని వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు. అనంతరం పరిరక్షణాధికారి ఎన్ హరికృష మాట్లాడుతూ దత్తత మార్గదర్శకాలను ఈ కార్యక్రమంలో పాల్గొన్న దత్తతకోరు తల్లితండ్రులకు వివరించారు. ముఖ్యంగా దత్తత రకాలు, దత్తతకు అర్హత, దత్తత ఇచ్చే క్రమంలో అనుసరించు విధానాలు, దత్తత సందర్భంగా పాటించాల్సిన జాగ్రత్తలు, దత్తత అనంతరం పిల్లల పోషణ, సంరక్షణ మరియు వారితో వ్యవహరించవలసిన విధానం గురించి వివరించారు. ముఖ్యంగా రక్త సంబంధీకుల మధ్య జరిగే దత్తతని కూడా ఆన్




లైన్‌లో cara పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని లేదా అది కూడా చట్టబద్ధం కానీ దత్తత క్రిందకే వస్తుందని తెలిపారు. ఆనంతరం సందేహాలను నివృత్తి చేశారు. చివరగా ఆన్ లైన్ లో వారి సీనియారిటీని స్థితిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ అధికారి (ఐసి) పి కృష్ణవేణి, ఎల్పిపీఓ డి సంజీవ, సిహెచ్ఎల్ కౌన్సిలర్ ఎం రజిని, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది ఎన్ స్వప్న, డిసిపియు సిబ్బంది సదయ్య, రాజు, దత్తత కోరు తల్లితండ్రులు మరియు దత్తత తీసుకున్న తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ షాప్‌ల ఆకస్మిక తనిఖీ



**చిట్యాల, డిసెంబర్ 31 (జనంసాక్షి):** మండలం కేంద్రంలోని వివిధ ఫర్టీలైజర్స్, పెస్టిసైడ్ షాప్ లను మంగళవారం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు ఫైళ్లను తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన మందులను అందించాలని తెలిపారు. డీలర్లు అధిక ధరలకు ఎరువులు, పురుగు మందులు అమ్మ రాదని, రైతులకు తప్పనిసరిగా రసీదులు అందజేయాలన్నారు .అలాగే డీలర్లు ఎవరైనా అవకతవకలకు పాల్పడితే ప్రభుత్వపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

## ములుగు కేంద్రంగా వివిధ రూట్‌లకు బస్ సర్వీసులు

**ములుగు ప్రతినిధి,డిసెంబర్ 31(జనంసాక్షి):** ములుగు బస్టాండ్ నుండి ప్రతి పది నిమిషాలకు ఒక పల్లె వెలుగు బస్సు హన్మకొండ కు కలదు.అలాగే ఎక్స్ప్రెస్ బస్సు ప్రతి అర్ధగంటకు హనుమకొండకు ఒక బస్సు కలదు. అలాగే ములుగు నుండి హైదరాబాదుకు ఉదయం : 10:40,11:50,12-30 రాత్రి 9:45,10:35, 10:45,10:50,11:45 అలాగే ములుగు నుండి పస్రా ద్వారా ఏటూరునాగారం కి ప్రతి అర్ధగ ంటకు ఒక బస్సు కలదు. ములుగు కేంద్రం నుండి నర్సంపేటకు ప్రతి గంటకు ఒక పల్లె వెలుగు బస్సు కలదు. ములుగు నుండి పరకాల వైపుకు ప్రతి గంటకు ఒక పల్లెవెలుగు బస్సు కలదు. అదేవిధంగా ములుగు నుండి రాజమండ్రి మరియు విశాఖపట్నం వైపుకు ఉదయం 7:40 సాయంత్రం 4:15 , 6:15 అలాగే ములుగు నుండి మణుగూరు గుంటూరు వైపుకు ఉదయం 6:45 తిరిగి సాయంత్రం 5:15 9: 15 నిమిషాలకు సూపెరలగ్జరీ బస్సు కలదు. ములుగు నుండి భద్రాచలం వైపుకు ఉదయం 10:15, మధ్యాహ్నం 3:15, నిమిషాలకు ఎక్సప్రెస్ బస్సు కలదు. ములుగు నుండి మేడారం ఉదయం 7:40,11:00, మధ్యాహ్నం 1:50,2:50, రాత్రి 9:55. ములుగు నుండి మేడారం, గుండాల, బయ్యాక్కపేట, పొట్లాపూర్, అంకన్న గూడెం, ములుగు వెంకటాపురం, మంగపేట, తుపాకుల గూడెం, వెంకటాపురం (ఈఎన్ఆర్), తిమ్మంపేట ద్వారా నీలాద్రి పేట, బుచ్చంపేట, నరసింహసాగర్ వైపుకు బస్సులను వివిధ రూట్ల ద్వారా 150 ట్రిప్పులకు పైగా ఆపరేట్ చేయడం జరుగుతుందని రీజినల్ మేనేజర్ డి విజయ భాను తెలిపారు.



## ఉద్యోగ విరమణ పొందిన కార్మికురాలికి ఘన సన్మానం



**రామకృష్ణాపూర్,(జనంసాక్షి):** సింగరేణిలో 32 సంవత్సరాలు సేవలు అందించి నేడు ఉద్యోగ విరమణ పొందిన కార్మికురాలు దుర్గం సారమ్మ ను మందమర్రిఏరియా రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డివైసిఎంఓ ప్రసన్న కుమార్ మంగళవారం మాట్లాడుతూ డిపెండెంట్ ద్వార ఉద్యోగం పొంది హెల్త్ డిపార్టుమెంటుతో పాటు స్థానిక సింగరేణి ఆసుపత్రిలో స్విపర్ గా పని చేసి సిబ్బంది అందరి మన్ననలు పొంది నేడు ఉద్యోగ విరమణ చెందడం బాధాగా ఉన్నప్పటికీ, విశ్రాంత జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని తన పిల్లల జీవితాలను ఉన్నత స్థానాల్లో నిలబెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా.ప్రభాకర్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ నాగేంద్ర బట్, మాట్రిన్ విజయలక్ష్మి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు



**బెల్లంపల్లి, డిసెంబర్ 31, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో నీటి ఎద్దడి నివార ణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణం రైల్వే స్టేషన్ ఏరియా 11వ వార్డులో ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో రాబోయే ఎండాకాలంలో నీటి ఎద్దడి కలగకుండా ముందస్తుగా బోర్‌వెల్ వేయించినట్లు చైర్ పర్సన్ తెలిపారు. నీటి ఎద్దడి నివారణకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీకొండ పద్మ రాజలింగు, మంగ, కేశవ్, గాలి శ్రీను, పొన్నగంటి సతీష్, వహిద్, ముత్తయ్య, దొంతమళ్ళ శ్రావణ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన జాన్సన్ నాయక్



**ఖానాపూర్, డిసెంబర్ 31 (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## 6న మున్నూరు కాపు సంఘ సమావేశం

◆ **క్యాలెండర్ల ఆవిష్కరణ**

◆ **హాజరవుతున్న ఎమ్మెల్సీ దండేవిటల్**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో,(జనంసాక్షి) :**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని బట్పల్లి చౌరస్తా వద్ద గల మున్నూరు కాపు సంఘ భవనంలో ఈనెల 6వ తేదీన ఉదయం 11 గంటలకు సిర్పూర్ నియోజకవర్గ స్థాయి మున్నూరు కాపు సంఘ సమావేశం నిర్వహించబడుతుందని ఆ సంఘం తాలూకా అధ్యక్షులు కలికోట రమణయ్య తెలిపారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు కులస్తుల వార్షిక క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ సభ్యులు దండే విటల్ ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కులస్తులు సంఘ అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్సీ దండే విటల్ సహాయం ప్రకటిస్తారని కలికోట రమణయ్య పేర్కొన్నారు. కావున సిర్పూర్ నియోజవర్గంలోని అన్ని మండలాలకు చెందిన మున్నూరు కాపు కులస్తులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 2న మల్లన్న బోనాల హుండీల లెక్కింపు కార్యక్రమం

**కొమరం భీమ్, ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో,(జనంసాక్షి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని ఈస్ గాం శివాలయంలో ఈనెల 2వ తేదీన ఉదయం 11 గంటలకు మల్లన్న బోనాల హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి జి. వేణుగోపాల్ గుప్తా తెలిపారు. డిసెంబర్ మాసంలో 4 ఆదివారాలు,4 బుధవారాల్లో భక్తులు శివ మల్లన్న బోనాల జాతరకు హాజరై వారు మల్లన్న స్వామికి హుండీలో వేసిన కానుకలు, నగదు లెక్కింపు కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు పాల్గొంటారని అన్నారు. కాగజ్ నగర్ మండలం ఈస్ గాం పోలీసులు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కొనసాగుతుందని వివరించారు.

## కామ్రేడ్ దేవన్నకు ఘన నివాళి



**ఖానాపూర్, డిసెంబర్ 31 (జనంసాక్షి):**అఖిల భారత రైతు కూలీ సంఘం సీనియర్ జిల్లా నాయకుడు దివంగత మాన్క దేవన్నకు సిపిఐ ఎంఎల్ న్యూ డమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ అధ్యక్షతన దివంగత కామ్రేడ్ మాన్క దేవన్న వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జే.రాజు మాట్లాడారు. కామ్రేడ్ మాన్క దేవన్న ఆశయాలను విప్లవ పోరాటాల నిర్మాణం ద్వారా నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.హరిత, వెంకటనారాయణ, జిల్లా నాయకులు గోపి నరసయ్య, సర్దార్, శ్రీనివాస్, లింగన్న, రాజేష్, గజ్జన్న, ప్రసాద్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం



నస్పూర్,(జనంసాక్షి): శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్కే 7 గనిలో సుదీర్ఘకాలంగా పనిచేసి పదవి విరమణ పొందిన ఉద్యోగులను మంగళవారం మొదటి షిఫ్ట్‌లో ఏఐటియుసి ఆధ్వర్య ంలో ఘనంగా సత్కరిం చారు.ఈ సందర్భంగా ఏరియా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వీరభద్రయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ కేటగిరీలో 30 నుండి 40 సంవత్స రాల సర్వీసులో విధులు నిర్వహించి సింగరేణి సంస్థకు వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.పదవీ విరమణ తర్వాత వారు తమ జీవితాన్ని సంతోషంగా గడపాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు,జిఎం కమిటీ మెం బర్ చంద్రశేఖర్,మైనింగ్ స్టాప్ ఏరియా నాయకుడు రాజేందర్,బ్రాంచ్ మీడి యా ప్రతినిధి రాజ్ కుమార్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ సదానందం, అనిల్, యాదగిరి,చిలక రమేష్, అఖిల్,శంకర్, ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.